www.eenadupratibha.net

# టీఎస్‌పీఎస్సీ

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్/ సెక్షన్ ఆఫీసర్ మోడల్ పేపర్

### పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్

సమయం: 1 గం. 30 ని. మొత్తం ప్రశ్నలు: 100 మార్కులు: 100

**1.** కిందివాటిలో సరైన దాన్ని గుర్తించండి.

A) ప్రస్తుతం పనిచేసే స్థితిలో ఉన్న, ప్రపంచంలో అతి పురాతన రైలు ఇంజన్ ఫెయిరీ క్వీన్.

B) భారతీయ రైల్వే ప్రధాన కార్యాలయం న్యూదిల్లీలో ఉంది.

1) A మాత్రమే 2) B మాత్రమే 3) A, B 4) ఏదీకాదు

**2.** భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ల జారీకి అనుసరించే పద్ధతి

1) కనీసనిధి విధానం 2) గరిష్ఠనిధి విధానం

3) బహుళనిధి విధానం 4) నైష్పత్తికనిధి విధానం

**3.** భారత జీవిత బీమా సంస్థ (LIC) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) న్యూదిల్లీ 2) చెన్నై 3) ముంబయి 4) కోల్‌కతా

**4.** కింద ఇచ్చిన రచయితల పుస్తకాలకు సంబంధించి తప్పుగా ఉన్నదాన్ని గుర్తించండి.

A) ది డ్రమటిక్ డికేడ్: ది ఇందిరా గాంధీ ఇయర్స్ – ప్రణబ్ ముఖర్జీ

B) సూపర్ ఎకానమీస్ – రాఘవ్ బహ్ల్

C) ఫోర్జ్ యువర్ ఫ్యూచర్ – హిల్లరీ క్లింటన్

1) A 2) B 3) C 4) A, B, C

**5.** ఫ్రాన్స్ – జర్మనీలను విడదీసే అంతర్జాతీయ సరిహద్దు రేఖ ఏది?

1) హిడెన్ బర్గ్ 2) మాజినాట్ 3) ఆర్డర్ నీస్ 4) ఏదీకాదు

**6.** పసుపు సముద్రం (Yellow Sea) ఏ రెండు ఆసియా దేశాల మధ్య విస్తరించి ఉంది?

1) చైనా – కొరియా 2) చైనా – జపాన్ 3) కొరియా – జపాన్ 4) వియత్నాం – చైనా

**7.** దేశంలోనే తొలిసారిగా పేలుడు పదార్థాన్ని ప్రదర్శించే మ్యూజియంను ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) హౌరా 2) కోల్‌కతా 3) డార్జిలింగ్ 4) దుర్గాపూర్

**8.** భారతదేశంలో తేయాకు ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) కర్ణాటక 2) మహారాష్ట్ర 3) అసోం 4) త్రిపుర

**9.** 'కాంచన గంగా' బయోస్ఫియర్ రిజర్వ్ ఎక్కడ ఉంది?

1) సిక్కిం 2) అసోం 3) ఉత్తరాఖండ్ 4) హిమాచల్ ప్రదేశ్

**10.** ప్రపంచ పర్యాటక సంస్థ (World Tourism Organization) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) న్యాసా (చైనా) 2) మాడ్రిడ్ (స్పెయిన్) 3) న్యూదిల్లీ (ఇండియా) 4) టోక్యో (జపాన్)

www.eenadupratibha.net

**11.** కిందివాటిలో 'సీన్' నది ఒడ్డున ఉన్న నగరం ఏది?

1) యాంగూన్ 2) ఒట్టావా 3) పారిస్ 4) బెర్లిన్

**12.** కిందివాటిని పరిశీలించండి.

A) ఇండియన్ మాకియావెల్లి – కౌటిల్యుడు

B) సెయింట్ ఆఫ్ ద గట్టర్స్ – అనిబిసెంట్

C) లోకమాన్య – బాలగంగాధర్ తిలక్

పై వాటిలో సరైనవి.

1) A, B 2) B, C 3) A, C 4) A, B, C

**13.** కిందివాటిలో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఉన్న సంస్థ ఏది?

1) విక్రం సారాబాయ్ స్పేస్ సెంటర్ (VSSC)

2) స్పేస్ అప్లికేషన్ సెంటర్ (SAC)

3) హిందుస్థాన్ ఏరోనాటికల్ లాబొరేటరీ (HAL)

4) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (NFC)

**14.** కింది ఆవిష్కరణలకు సంబంధించి సరైన జత ఏది?

1) టైపు రైటర్ – లెమ్మింగ్ టన్ 2) డైనమైట్ – డన్‌లప్

3) విమానం – లైబ్నిజ్ 4) జీవ పరిణామం – డార్విన్

**15.** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ఉద్యోగుల విభజన కోసం నియమించిన కమిటీ ఏది?

1) ప్రత్యూష్ సిన్హా కమిటీ 2) జస్టిస్ షా కమిటీ

3) కమల్‌నాథన్ కమిటీ 4) రఘురామ్ రాజన్ కమిటీ

**16.** 'ఆపరేషన్ రైనో' దేనికి సంబంధించింది?

1) అసోంలో ఉల్ఫా తీవ్రవాదులను తుదముట్టించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్య.

2) జమ్మూ కశ్మీర్‌లోని తీవ్రవాదులను తుదముట్టించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్య.

3) వీరప్పన్‌ను పట్టుకునేందుకు చేపట్టిన చర్య.

4) వెదురు ఉత్పత్తులను పెంచేందుకు చేపట్టిన చర్య.

**17.** కిందివాటిలో సరికానిది.

A) సుప్రీంకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు.

B) భారతదేశ తొలి లోక్‌సభ స్పీకర్ జి.వి. మౌలాంకర్.

C) భారతదేశ మొదటి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్.

1) A మాత్రమే 2) B మాత్రమే 3) A, B 4) A, C

**18.** BSF ను విస్తరించండి.

1) British Security Force 2) Bharath Staff Force

3) British Survey of Finance 4) Border Security Force

**19.** కిందివాటిలో సరైంది.

1) భారత జాతీయ గీతాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ స్వయంగా ఇంగ్లిషులోకి అనువదించారు.

2) జాతీయ గీతం మొదట ఠాగూర్ సంపాదకత్వంలోని తత్వబోధిని పత్రికలో ప్రచురితమైంది.

3) జాతీయ గీతాన్ని 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' పేరుతో ఇంగ్లిషులోకి అనువదించారు.

4) పైవన్నీ

**20.** 'ఆటోబయోగ్రఫీ ఆఫ్ యాన్ అన్నోన్ ఇండియన్' గ్రంథాన్ని రచించింది ఎవరు?

1) ఆర్.కె. నారాయణ్ 2) నిరాద్ సి. చౌదరి

3) ఆర్.కె. లక్ష్మణ్ 4) రాజ్‌మోహన్ గాంధీ

**21.** తెలంగాణ రాష్ట్రానికి ఉత్తరాన ఉన్న చివరి అక్షాంశం ఏది?

1) 15° 50' 2) 19° 51' 3) 77° 15' 4) 81° 19'

**22.** తెలంగాణ రాష్ట్ర పుష్పం 'తంగేడు పువ్వు' శాస్త్రీయ నామం ఏది?

1) నెలుంబో న్యుసిఫెరా 2) ప్రొసోపిస్ సినరేరియా

3) కాసియా అరిక్యులేటా 4) యాక్సిస్ యాక్సిస్

**23.** కిందివాటిని సరిగా జతచేయండి.

| | |
|---|---|
| i) స్వరాజ్యవాద పార్టీ | a) ఆచార్య నరేంద్రదేవ |
| ii) హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ | b) మోతీలాల్ నెహ్రూ |
| iii) కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ | c) చంద్రశేఖర్ ఆజాద్ |
| iv) కమ్యూనిస్టు ఇంటర్ నేషనల్ | d) ఎమ్.ఎన్. రాయ్ |
| | e) పి.సి. జోషి |

1) i-e, ii-c, iii-b, iv-d 2) i-a, ii-b, iii-d, iv-e

3) i-b, ii-c, iii-a, iv-d 4) i-b, ii-d, iii-e, iv-c

**24.** కిందివాటిలో ఎవరు మొదట విప్లవకారుడిగా ఉండి, తర్వాత యోగిగా, తత్వవేత్తగా మారారు?

1) బాలగంగాధర్ తిలక్ 2) అరబిందో ఘోష్

3) లాలాలజపతి రాయ్ 4) దాదాభాయ్ నౌరోజి

**25.** 'హోంరూల్' ఉద్యమ ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) బ్రిటిషర్లను వేధించడం.

2) సామాజిక సంస్కరణలను తీసుకురావడం.

3) స్వపరిపాలనను సాధించి బ్రిటిషర్లను పంపడం.

4) బ్రిటిష్ సామ్రాజ్య పరిధిలో స్వపరిపాలన సాధించడం.

**26.** బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాన్ని స్థాపించింది ఎవరు?

1) మహాత్మా గాంధీ 2) బాలగంగాధర్ తిలక్

3) మదన్‌మోహన్ మాలవీయ 4) అరబిందో ఘోష్

27. కిందివాటిలో సరైన జత ఏది?

A) వారన్ హేస్టింగ్స్ – రెగ్యులేటింగ్ చట్టం

B) కారన్ వాలీస్ – శాశ్వత శిస్తు

C) వెల్లస్లీ – సైన్య సహకార పద్ధతి

D) డల్హౌసీ – సతి నిషేదం

1) D, C 2) A, C 3) A, B, C 4) A, B, D

28. భగవద్గీతను ఇంగ్లిషులోకి అనువదించిన మొదటి యురోపియన్ ఎవరు?

1) విలియం జోన్స్ 2) చార్లెస్ విల్కిన్స్

3) జేమ్స్ ప్రిన్సెస్ 4) అలెగ్జాండర్ కన్నింగ్ హామ్

29. కిందివాటిలో దేనికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ గాంధీజీ 1919లో సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించారు?

1) సైమన్ కమిషన్ 2) చంపారన్ దుష్కృతాలు

3) రౌలత్ చట్టం 4) వలస పాలన

30. భారతదేశంలో వితంతు పునర్వివాహాన్ని చటబద్ధం చేయడానికి మొదట కృషి చేసినవారు?

1) పండిట్ రమాబాయ్ 2) కె. నటరాజన్

3) మహర్షి కార్వే 4) ఈశ్వర్‌చంద్ర విద్యాసాగర్

31. భారతజాతీయ కాంగ్రెస్‌కు మొదటి ముస్లిం అధ్యక్షుడు ఎవరు?

1) అజ్‌మల్‌ఖాన్ 2) దాదాభాయ్ నౌరోజి

3) బద్రుద్దీన్ త్యాబ్జీ 4) మహ్మద్ అలీ జిన్నా

32. జలియన్ వాలాబాగ్ మారణకాండ ఎప్పుడు జరిగింది?

1) 1918, జనవరి 30 2) 1919, ఏప్రిల్ 30

3) 1920, ఆగస్టు 14 4) 1920, జులై 3

33. 1931లో మోప్లా తిరుగుబాటు ఏ ప్రాంతంలో జరిగింది?

1) అసోం 2) కశ్మీర్ 3) కేరళ 4) గుజరాత్

34. సిమ్లా, నైనిటాల్, చక్రట లాంటి వేసవి విడుదులు హిమాలయాల్లోని ఏ శ్రేణుల్లో ఉన్నాయి?

1) హిమాద్రి 2) హిమాచల్ 3) శివాలిక్ 4) పూర్వాంచల్

35. ఈశాన్య రుతుపవనాల కాలంలో ఏ తీరంలో అధిక వర్షం ఉంటుంది?

1) ఒడిశా 2) ఆంధ్రప్రదేశ్ 3) కేరళ 4) తమిళనాడు

36. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది? అది ఎక్కడ ఉంది?

1) ఊలార్, జమ్మూ కశ్మీర్ 2) సాంబర్, రాజస్థాన్

3) చిల్కా, ఒడిశా 4) కొల్లేరు, ఆంధ్రప్రదేశ్

37. 'మాంగనీస్'ను అధికంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం

1) బిహార్ 2) ఒడిశా 3) తమిళనాడు 4) కర్ణాటక

38. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది?

1) దిల్లీ 2) అలహాబాద్ 3) అహ్మదాబాద్ 4) ముంబయి

**39.** కిందివాటిలో ఏ విటమిన్ లోపం వల్ల 'రికెట్స్' వ్యాధి వస్తుంది?

1) కెరోటిన్ 2) కాల్సిఫెరాల్ 3) సయానకోబాలమిన్ 4) థయామిన్

**40.** కిందివాటిలో వేటిని కెనడా రాజ్యాంగం నుంచి మన రాజ్యాంగంలోకి గ్రహించారు?

1) కేంద్ర – రాష్ట్ర సంబంధాలు 2) అత్యవసర అధికారాలు

3) ఆదేశిక సూత్రాలు 4) ప్రాథమిక హక్కులు

**41.** ప్రాథమిక హక్కుల్లో అత్యంత ముఖ్యమైంది.

1) స్వేచ్ఛా హక్కు 2) సమానత్వపు హక్కు

3) రాజ్యాంగ పరిహారపు హక్కు 4) మత స్వాతంత్ర్యపు హక్కు

**42.** రాష్ట్రపతిపై మహాభియోగం తీర్మానం ప్రవేశపెట్టడానికి పార్లమెంటు సభ్యుల్లో కనీసం ఎంతమంది సభ్యులు దాన్ని బలపరచాలి?

1) $\frac{1}{4}$ వంతు 2) $\frac{1}{3}$ వంతు 3) $\frac{1}{2}$ వంతు 4) $\frac{1}{5}$ వంతు

**43.** భారత రాష్ట్రపతి పార్లమెంటుకు ఎంత మంది సభ్యులను నామినేట్ చేస్తారు?

1) 10 2) 12 3) 14 4) 16

**44.** అండమాన్ నికోబార్ భౌగోళిక ప్రాంతాలు ఏ హైకోర్టు పరిధిలోకి వస్తాయి?

1) చెన్నై 2) ఒడిశా 3) కోల్‌కతా 4) హైదరాబాద్

**45.** రాష్ట్ర శాసన సభలోని గరిష్ఠ సభ్యుల సంఖ్య ఎంతకు మించరాదు?

1) 250 2) 350 3) 500 4) 600

**46.** 6 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారికి నిర్బంధ ప్రాథమిక విద్యను కల్పిస్తున్న రాజ్యాంగ సవరణ ఏది?

1) 80 2) 86 3) 73 4) 74

**47.** 'ప్రచ్ఛన్న నిరుద్యోగిత' అనే భావనను ప్రవేశపెట్టినవారు ఎవరు?

1) జాన్ రాబిన్‌సన్ 2) జె.ఎం. కీన్స్ 3) బార్బర్ ఉట్టాన్ 4) మాల్థస్

**48.** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యక్తికి రోజుకు ఎన్ని కేలరీలు లభిస్తే అతడు దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నాడంటారు?

1) 2200 2) 2400 3) 2500 4) 2600

**49.** సమాజ అభివృద్ధి పథకాన్ని ఏ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభించారు?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**50.** బ్యాంకులను మొదటి సారిగా ఎవరు ప్రధానిగా ఉన్న కాలంలో జాతీయం చేశారు?

1) మొరార్జీ దేశాయ్ 2) ఇందిరా గాంధీ 3) రాజీవ్ గాంధీ 4) పి.వి. నరసింహారావు

**51.** అనంతగిరి గుట్టలు ఏ జిల్లాలో ఉన్నాయి?

1) రంగారెడ్డి 2) మెదక్ 3) ఆదిలాబాద్ 4) నల్లగొండ

**52.** తెలంగాణ పీఠభూమి కింది ఏ శిలలతో ఏర్పడింది?

1) గ్రానైట్, బసాల్ట్ 2) నీస్, సిష్ట్ 3) అవక్షేప 4) ఏదీకాదు

**53.** తెలంగాణలో సున్నపురాయి అత్యధికంగా ఏ జిల్లాలో ఉత్పత్తి అవుతుంది?

1) ఖమ్మం 2) నల్లగొండ 3) ఆదిలాబాద్ 4) కరీంనగర్

**54.** బెరైటీస్ అనే ఖనిజాన్ని కింది ఏ పరిశ్రమల్లో అత్యధికంగా ఉపయోగిస్తున్నారు?

1) ఇనుము, ఉక్కు 2) రబ్బరు 3) గాజు 4) ప్లాస్టిక్

**55.** తెలంగాణలో నైరుతి రుతుపవనాలు ఎప్పుడు ప్రారంభమవుతాయి?

1) జులై రెండోవారం 2) జూన్ రెండోవారం

3) ఆగస్టు మొదటివారం 4) సెప్టెంబరు రెండోవారం

**56.** తెలంగాణలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే ప్రాంతం

1) ఆదిలాబాద్ 2) మహబూబ్ నగర్

3) నల్లగొండ 4) హైదరాబాద్

**57.** కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం ఎక్కడ ఉంది?

1) కృష్ణాపురం 2) కొత్తగూడెం 3) పాల్వంచ 4) మణుగూరు

**58.** తెలంగాణలో బొగ్గును అధికంగా ఉత్పత్తి చేస్తున్న జిల్లా ఏది?

1) ఖమ్మం 2) వరంగల్ 3) ఆదిలాబాద్ 4) కరీంనగర్

**59.** తెలంగాణలో హరితహారం కార్యక్రమం 2015, జులై 3న ఎక్కడ ప్రారంభించారు?

1) చిలుకూరు 2) బోనకల్ 3) మంచిర్యాల 4) చౌటుప్పల్

**60.** కళ్యాణ లక్ష్మీ పథకం ఎవరికి ఉద్దేశించింది?

1) తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ ప్రజలకు

2) తెలంగాణలోని అవివాహిత ఎస్సీ, ఎస్టీ ప్రజలకు

3) తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ స్త్రీలకు

4) తెలంగాణలోని 18 ఏళ్లు నిండిన అవివాహిత ఎస్సీ, ఎస్టీ స్త్రీలకు

**61.** తెలంగాణలో ఈ – పంచాయతీ కార్యక్రమాన్ని మొదటి విడతగా ఎన్ని పంచాయతీల్లో ప్రారంభించారు?

1) 104 2) 100 3) 95 4) 46

**62.** కిందివాటిలో 'గ్రామ జ్యోతి' పథకం ద్వారా సాధించాల్సిన లక్ష్యం కానిది.

1) 104, 108 సేవలను 100% వినియోగించుకోవడం.

2) బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన.

3) గ్రామ పంచాయితీలను బలోపేతం చేయడం.

4) పర్యావరణాన్ని రక్షించడం.

**63.** సమగ్ర కుటుంబాల సర్వే 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల సంఖ్య?

1) 101.83 లక్షలు 2) 87.36 లక్షలు 3) 17.65 లక్షలు 4) 90.1 లక్షలు

**64.** తెలంగాణ సాహిత్యంలో దళితుల జీవనానికి అద్దం పట్టిన నవల ఏది?

1) కంబుకందర 2) జగ్గనియిద్దె 3) జనపదం 4) మోదుగుపూలు

**65.** 'పల్లెటూరి పిల్లగాడా!' అనే పోరాట గీత రచయిత ఎవరు?

1) సుద్దాల హనుమంత 2) దాశరథి

3) కాళోజీ 4) తిరునగరి రామాంజనేయులు

www.eenadupratibha.net

**66.** 'జైలు లోపల' అనే పేరుతో పాటలు, కథలను రాసిన వారు?

1) వట్టికోట ఆళ్వారుస్వామి
2) పొట్లపల్లి రామారావు
3) కేశవ స్వామి
4) వెంకట రామారావు

**67.** తెలంగాణలో తివాచీలు, కంబళ్ల తయారీకి ప్రసిద్ధి చెందిన ప్రాంతం?

1) వరంగల్ 2) హైదరాబాద్ 3) మెదక్ 4) నిజామాబాద్

**68.** తెలంగాణ జిల్లాల్లో కొయ్య బొమ్మలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం?

1) బోధన్ 2) నిర్మల్ 3) పోచంపల్లి 4) మంచిర్యాల

**69.** శాతవాహనుల కాలంలో రైతులు తాము పండించిన పంటలో రాజుకు చెల్లించే భాగాన్ని ఏమంటారు?

1) బలి 2) దయాయేమం 3) శిస్తు 4) సుంకం

**70.** కాకతీయుల కాలంలో వ్యవసాయం మీద విధించిన పన్ను

1) కొరు 2) పుట్టి 3) సహితి 4) అన్నీ

**71.** కుతుబ్‌షాహీల కాలం నాటి వర్తక వ్యాపార విశేషాలను ప్రస్తావించిన రచన ఏది ?

1) శుకసప్తతి
2) తపతీ సంవరణోపాఖ్యానం
3) సుగ్రీవ విజయం
4) క్రీడాభిరామం

**72.** 'సుహృల్లేఖ'ను రచించింది ఎవరు?

1) హాలుడు 2) గుణాఢ్యుడు 3) నాగార్జునుడు 4) బాణుడు

**73.** ఓరుగల్లులో 1500 మంది చిత్రకారులు ఉన్నట్లు తెలిపే ఆధారం ఎందులో ఉంది?

1) కాకతీయ చరిత్ర 2) ప్రతాపరుద్ర చరిత్ర 3) బసవ పురాణం 4) సిద్ధేశ్వర చరిత్ర

**74.** 'క్రీడాభిరామం' కింది ఏ అంశాన్ని తెలియజేస్తుంది?

1) పరిపాలన 2) సాహిత్యం 3) పన్నుల విధానం 4) సాంఘిక జీవనం

**75.** కాకతీయుల కాలం నాటి ప్రసిద్ధ 'రామప్ప దేవాలయం'ను ఎవరు నిర్మించారు?

1) గణపతి దేవుడు 2) రేచర్ల రుద్రుడు 3) రుద్రమ దేవి 4) ఎవరూ కాదు

**76.** 2011 జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో అత్యధిక గిరిజన జనాభా ఉన్న రాష్ట్రం ఏది?

1) మధ్యప్రదేశ్ 2) తెలంగాణ 3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు

**77.** విపత్తు (డిజాస్టర్) అనే మాట ఏ భాష నుంచి వచ్చింది?

1) అరబిక్ 2) చైనీస్ 3) రష్యన్ 4) ఫ్రెంచ్

**78.** జాతీయ విపత్తు నివారణ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

1) అక్టోబరు 28 2) అక్టోబరు 29 3) అక్టోబరు 30 4) అక్టోబరు 2

**79.** భారత్‌లో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధ్యక్షుడు ఎవరు?

1) ఆర్థిక మంత్రి
2) ప్రధాన మంత్రి
3) సమాచార, ప్రసార శాఖా మంత్రి
4) గ్రామీణాభివృద్ధి మంత్రి

**80.** 'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్' భూకంపాలు సంభవించే అవకాశం ఉన్న ప్రాంతాలను ఎన్ని మండలాలుగా విభజించింది?

1) 5 2) 6 3) 2 4) 8

**81.** భారత్‌లో భూపాతాలు 'ఎక్కువ నుంచి అత్యంత ఎక్కువగా' ఉండే ప్రాంతాలు

1) హిమాలయాలు
2) తూర్పు కనుమలు
3) పశ్చిమ కనుములు
4) వింధ్యా పర్వతాలు

**82.** గమనంలో ఉన్న రైలు నుంచి ఒక వస్తువును కిందకు జారవిడిస్తే, రైలులో ఉన్న వ్యక్తి దాని మార్గం ఎలా ఉందని భావిస్తాడు?

1) పరావలయం
2) క్షితిజ సమాతరం
3) సరళరేఖా మార్గం కిందకి
4) ఏదీకాదు

**83.** నొక్కి ఉన్న స్ప్రింగులో ఉండే శక్తి

1) గతిశక్తి
2) స్థితిశక్తి
3) పీడనశక్తి
4) ఒత్తిడిశక్తి

**84.** హైడ్రాలిక్ లిఫ్ట్ కింది ఏ సూత్రం ఆధారంగా పని చేస్తుంది?

1) బాయిల్
2) బెర్నౌలీ
3) పాస్కల్
4) న్యూటన్

**85.** ఎడారిలో రాత్రి సమయంలో చల్లగా ఉండటానికి కారణం

1) భూమితో పోలిస్తే ఇసుక త్వరగా వేడిని కోల్పోదు.
2) భూమితో పోలిస్తే ఇసుక త్వరగా వేడిని కోల్పోతుంది.
3) సాధారణంగా ఎడారుల్లో ఆకాశం నిర్మలంగా ఉంటుంది.
4) రాత్రి సమయంలో వాతావరణం ఎడారుల్లో వేడిగా ఉంటుంది.

**86.** కిందివాటిలో అతి తక్కువ గర్భావధి కాలం ఉండేది.

1) మేక
2) ఆవు
3) గేదె
4) ఒంటె

**87.** మరిగించడం ద్వారా సూక్ష్మజీవులను చంపవచ్చని 1768లో ప్రయోగపూర్వకంగా నిరూపించిన మొదటి శాస్త్రవేత్త ఎవరు?

1) స్పాలన్‌జాని
2) లూయీపాశ్చర్
3) లీవెన్‌హక్
4) ఎడ్వర్డ్‌జెన్నర్

**88.** క్షయ వ్యాధిని కల్గించే సూక్ష్మజీవి

1) మైకో బ్యాక్టీరియా ట్యుబర్‌క్యులోసిస్
2) మైకో బ్యాక్టీరియా లెప్రే
3) క్లాస్ట్రీడియం టెటనై
4) సాల్మోనెల్లా టైఫె

**89.** తుమ్ములను నిరోధించే మానవ మెదడు భాగం ఏది?

1) సెరిబ్రమ్
2) మెడుల్లా అబ్లాంగేటా
3) హైపోథాలమస్
4) ఏదీకాదు

**90.** కిందివాటిలో అతి పెద్ద జంతు కణం ఏది?

1) ఆస్ట్రిచ్ అండ కణం
2) అసిటాబ్యులేరియా
3) మైకోప్లాస్మా
4) నాడీ కణం

**91.** ఇటీవల కాలంలో మహారాష్ట్రలోని 'ధసై' గ్రామం వార్తల్లోకి రావడానికి కారణం

A) దేశంలోనే మొదటి డిజిటల్ గ్రామంగా గుర్తింపు పొందింది.
B) దేశంలోనే మొదటి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా గుర్తింపు పొందింది.
C) దేశంలోనే మొదటి నగదు రహిత గ్రామంగా నిలిచింది.

పై వాటిలో సరైనవి.

1) A, B
2) B మాత్రమే
3) A మాత్రమే
4) C మాత్రమే

**92.** 'హరికె క్రూయిజ్' అనేది ఇటీవల కాలంలో ప్రాచుర్యం పొందింది. దానికి సంబంధించిన విషయాలు పరిశీలించండి.

A) ఉభయచర బస్సు ప్రాజెక్టు పేరు.

B) ఈ ప్రాజెక్టును పంజాబ్‌లో ప్రారంభించారు.

C) ఈ ప్రాజెక్టు కింద ప్రారంభించిన తొలి బస్సుకు 'హరికె క్రూయిజ్' అని పేరు పెట్టారు.

పై వాటిలో సరైనవి.

1) A మాత్రమే 2) B మాత్రమే 3) A, B 4) A, B, C

**93.** కిందివాటిలో సరికాని జత.

1) మహారాష్ట్ర – దేవేంద్ర ఫడణవీస్ 2) మణిపూర్ – నజీబ్ జంగ్

3) పుదుచ్చేరి – నారాయణ స్వామి 4) త్రిపుర – మాణిక్ సర్కార్

**94.** దేశంలో మొదటి సారిగా ఈ – పోస్టల్ సౌకర్యం కల్పించిన రాష్ట్రం

1) మహారాష్ట్ర 2) గుజరాత్ 3) పంజాబ్ 4) కేరళ

**95.** కింది వాక్యాలు పరిశీలిచండి.

A) దేశంలో మొదటి బహిరంగ మలమూత్ర విసర్జన రహిత రాష్ట్రం సిక్కిం.

B) ముంబయిలో ప్రముఖ చారిత్రక కట్టడమైన ఛత్రపతి శివాజీ టెర్మినల్‌ను 'ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్'గా పేరు మార్చనున్నారు.

పై వాక్యాల్లో సరైనవి.

1) A మాత్రమే 2) B మాత్రమే 3) A, B 4) ఏదీకాదు

**96.** 'ఉర్జగంగా' ప్రాజెక్టు ఉద్దేశం.

1) వారణాసిలోని అన్ని గృహాలకు 24 గంటల విద్యుత్‌ను అందించడం.

2) వారణాసిలో ఇంటింటికి పైప్‌లైన్ ద్వారా సహజ వాయువును సరఫరాచేయడం.

3) కాన్పూర్‌లో ఇంటింటికి పైప్‌లైన్ ద్వారా సహజ వాయువును సరఫరాచేయడం.

4) కాన్పూర్‌లోని అన్ని గృహాలకు 24 గంటల విద్యుత్‌ను అందించడం.

**97.** ఇరోమ్ షర్మిలకు సంబంధించి కింది వాక్యాలు పరిశీలించండి.

A) ఈమె మణిపూర్ ఉక్కు మహిళ, హక్కుల ఉద్యమకారిణి.

B) ఈమె ఇటీవల కాలంలో 'పీపుల్స్ రిసర్జెన్స్ అండ్ జస్టిస్ అలయన్స్' అనే రాజకీయ పార్టీని స్థాపించింది.

పై వాక్యాల్లో సరైనవి.

1) A మాత్రమే 2) B మాత్రమే 3) A, B 4) ఏదీకాదు

**98.** కింది వాక్యాలు పరిశీలించండి.

A) ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్‌ను తమిళనాడులో ఇటీవల కాలంలో ఏర్పాటు చేశారు.

B) దీన్ని ప్రముఖ వ్యాపార సంస్థ అదానీ గ్రూపు నిర్మించింది.

పై వాక్యాల్లో సరైనవి.

1) A మాత్రమే 2) B మాత్రమే 3) A, B 4) ఏదీకాదు

**99.** దేశంలో మొదటి సేంద్రియాధారిత వ్యవసాయ రాష్ట్రంగా గుర్తింపు పొందింది.

1) పంజాబ్ 2) హరియాణా 3) సిక్కిం 4) కర్ణాటక

**100.** ఇటీవల కాలంలో అత్యంత ప్రాచుర్యం పొందిన అంశం 'డిజిటల్ ఇండియా'. అయితే 'డిజిశాల' అనేది డిజిటల్ చెల్లింపులకు చెందిన ఒక

1) టీవీ ఛానెల్ 2) రేడియో ప్రోగ్రాం

3) డిజిటల్ చెల్లింపుల అవగాహన కార్యక్రమం 4) యాప్

## సమాధానాలు

1-3; 2-1; 3-3; 4-3; 5-2; 6-1; 7-2; 8-3; 9-1; 10-2; 11-3; 12-3; 13-2; 14-4; 15-3; 16-1; 17-1; 18-4; 19-4; 20-2; 21-1; 22-3; 23-3; 24-2; 25-4; 26-3; 27-1; 28-2; 29-3; 30-4; 31-3; 32-2; 33-3; 34-2; 35-4; 36-1; 37-2; 38-1; 39-2; 40-1; 41-3; 42-1; 43-3; 44-3; 45-3; 46-2; 47-1; 48-2; 49-1; 50-2; 51-1; 52-2; 53-2; 54-1; 55-2; 56-1; 57-3; 58-1; 59-1; 60-4; 61-1; 62-3; 63-1; 64-2; 65-1; 66-1; 67-1; 68-2; 69-2; 70-4; 71-1; 72-3; 73-2; 74-4; 75-2; 76-1; 77-4; 78-2; 79-2; 80-1; 81-1; 82-3; 83-1; 84-3; 85-2; 86-1; 87-2; 88-1; 89-3; 90-1; 91-4; 92-4; 93-2; 94-3; 95-3; 96-2; 97-3; 98-3; 99-3; 100-1.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీ సర్కిల్‌కు చెందిన నిపుణులు రూపొందించారు)**

www.eenadupratibha.net